DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, నవంబర్ 6, 2025

# ఆలయాలకు కార్తీక శోభ



- భక్తులతో రద్దీగా మారిన పుణ్యక్షేత్రాలు
- శివాలయాల్లో ప్రత్యేక పూజలు
- పవిత్ర గోదావరి నదిలో పుణ్య స్నానాలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా మహిళలు భక్తిశ్రద్ధలతో దీపోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వైష్ణవ, శైవాలయాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రధానమై శివాలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. 'ఓం నమశివాయ నమః' పంచాక్షరీ జపంతో భక్తులు పులకించారు. మరో వైపు తెల్లవారు జామునే సమీపంలోని నదులు, చెర్వులు, కుంటలు, కాల్వల్లో స్నానాలు చేశారు.

లోపలి పేజీల్లో..



# కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్‌లో అవినీతి దొంగలు



- నిబంధనలకు విరుద్ధంగా భారీ కట్టడాలు
- అనుమతులు తుంగలో తొక్కుతూ అడ్డగోలు నిర్మాణాలు
- అక్రమ వసూళ్లకు తెగ బడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- లక్షల్లో ముడుపులు చేతులు మారుతున్నాయి
- బరితెగిస్తున్న నిర్మాణదారులు
- ప్రమాణాలకు విరుద్ధంగా బహుళ అంతస్తు ల కట్టడాలు
- అక్రమాలకు అవినీతి అధికారుల సహకారం
- సర్కిల్ నెంబర్ 23లో తెగబడుతున్న అక్రమార్కులు
- గోపాల్ నగర్ వెంకటరమణ కాలనీల్లో ఈ అడ్డగోలు దందాలు

## అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ లక్షల గడిస్తున్నారు



మహానగరంలో అక్రమార్కులు తెగబడుతున్నారు.. బహుళ అంతస్తుల నిర్మాణాల మాటన బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారు. అవినీతి అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి కన్నం వేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. అక్రమ నిర్మాణదారులు ఆడించినట్లుగా ఆడుతున్న టౌన్ ప్లానింగ్ లోని కొందరు అవినీతిపరుల తీరు కారణంగా అడ్డగోలు దందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. కేవలం ముడుపుల కోసం ప్రభుత్వ నిబంధనలను సైతం అమలు చేయకుండా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తం అవుతున్నాయి. భారీ కట్టడాల వెనక సాగుతున్న అవినీతి తంతుపై పట్టించుకునే వారే లేకపోవడంతో మహానగరంలో అవినీతి రాజ్యమేలుతుంది.

కూకట్ పల్లి, డిడి 9 వార్త

2లో



8లో

## నాగరికతకు దూరంగా నరకం అనుభవిస్తున్నారు

- అభివృద్ధికి నోచుకోని ఆ రెండు గ్రామాలు
- వర్షం వస్తే జలదిగ్బంధంలో మనుబోతులు పాడు
- కనీసం నడవడానికి సరైన బాట కూడా లేదు
- వైద్యసేవలు కోసం వందల మైళ్లు నడవాలి

## కుక్కల బారిన పల్లెలు..

ప్రాణాలపై ముప్పు, ప్రభుత్వాల నిర్లక్ష్యం

2లో

# జూబ్లీహి(ట్)ల్స్ కొట్టేస్తాం

- నవీన్ యాదవ్ విజయం తథ్యం
- బోరుబండ డివిజన్లో హోరెత్తుతున్న ప్రచారం
- మువ్వా విజయబాబు నేతృత్వంలో ఇంటింటికి హస్తం

3లో



## చేసిన సంక్షేమమే మనకు సాయం

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించబోతున్నాయని బోరబండ ఎలక్షన్ ఇంచార్జ్ టిజిఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా మువ్వా ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటూ కార్యకర్తలను సమన్వయం చేస్తున్నారు. బుధవారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిలతో కలిసి కలిసి బోరుబండ డివిజన్లోని సాయి బాబా నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

- డిడి 9 వార్త బోరుబండ డివిజన్









# కూకట్‌పల్లి టౌన్ ప్లానింగ్‌లో అవినీతి దొంగలు





## అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ లక్షల గడిస్తున్నారు

- నిబంధనలకు విరుద్ధంగా భారీ కట్టడాలు
- అనుమతులు తుంగలో తొక్కుతూ అడ్డగోలు నిర్మాణాలు
- అక్రమ వసూళ్లకు తెగ బడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- లక్షల్లో ముడుపులు చేతులు మారుతున్నాయి
- బరితెగిస్తున్న నిర్మాణదారులు
- ప్రమాణాలకు విరుద్ధంగా బహుళ అంతస్తు ల కట్టడాలు
- అక్రమాలకు అవినీతి అధికారుల సహకారం
- సర్కిల్ నెంబర్ 23లో తెగబడుతున్న అక్రమార్కులు
- గోపాల్ నగర్ వెంకటరమణ కాలనీల్లో ఈ అడ్డగోలు దందాలు



**కూకట్ పల్లి, డిడి 9 వార్త :** కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ లోని 23వ సర్కిల్ లో సాగుతున్న అడ్డదారి వ్యవహారాల వెనక అవినీతి అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమ కట్టడాలు అడ్డు అదుపు లేకుండా సాగిపోతున్నాయి. 23వ సర్కిల్లోని గోపాల్ నగర్ వెంకట రమణ కాలనీలను కేంద్రంగా చేసుకొని నిర్మాణదారులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలు అవినీతి అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అనుముతులకు విరుద్ధంగా నిర్మాణదారుల ఇష్టారాజ్యంగా కూకట్ పల్లిలో సాగుతున్న ఈ అక్రమ దందా వెనక లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ లోని అవినీతి దొంగలు ఒక ముఠాగా మారి అక్రమ నిర్మాణాల ను ప్రోత్సహిస్తూ లక్షలాది రూపాయలను ముడుపుల రూపంలో స్వీకరిస్తున్నట్లుగా తీవ్ర ఆరోపణలు ఉన్నాయి జి ప్లస్ టు అనుమతులను పొంది ఆ తర్వాత జి ప్లస్ ఫైవ్ జి ప్లస్ సిక్స్ నిర్మాణాలను చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అటు అవినీతి దొంగలు అక్రమ నిర్మాణదారులు కుమ్మక్కై ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతూ తాము వ్యక్తిగతంగా లబ్ది పొందుతున్నారు. కూకట్పల్లిలో నిర్మిస్తున్న భారీ కట్టడాలన్నీ నిబంధనలకు విరుద్ధంగానే ఉన్నాయి అనుమతులకు దూరంగా ఎలాంటి జాగ్రత్తలు లేకుండా సాగుతున్న ఈ నిర్మాణాలను నియంత్రించే నిజాయితీపరులైన అధికారులు లేకపోవడంతో అడ్డగోలు దందా లకు అడ్డు లేకుండా పోతుంది. జి ప్లస్ సిక్స్ జి ప్లస్ ఫైవ్ నిర్మాణాల మాటున అనేక ఆర్థికపరమైన లావాదేవీలు కొనసాగుతున్నాయి సెట్ బాక్స్ లేకుండానే ప్రమాణాలకు దూరంగా సాగుతున్న నిర్మాణాల కారణంగా భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కూకట్ పల్లిలోని రోడ్ నెంబర్ 16ఏ ఆర్ ఆర్ ఆర్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ పక్కన గోపాల్ నగర్ కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏరియాలో సాగుతున్న ఈ భారీ కట్టడాలు పై కనీసం అధికారులు స్పందిస్తున్న పరిస్థితులు లేవు 6 ఫ్లోర్ లతో అనుమతులకు విరుద్ధంగా ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో లంచాలు తీసుకున్నట్లు అభియోగాలు ఉన్నాయి. అందుకే ఇక్కడ సాగుతున్న అడ్డగోలు తంతు వైపు కనీస కన్నెత్తి కూడా చూడరట. వెంకటరమణ కాలనీలో సైతం స్నేహ ఫ్రెష్ చికెన్ పైన అనుమతులకు దూరంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అవినీతి బృందం మౌనవ్రతం పాటించినట్లుగానే వ్యవహరిస్తూ పోతుంది. ఒకవేళ అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన మా దృష్టికి రాలేదంటూ తప్పించుకునే పరిస్థితి. కళ్ళముందే భారీ ఎత్తున యదేచ్ఛగా సాగిపోతున్న తమకేమీ తెలియదన్నట్లుగానే వ్య వహరిస్తున్న అధికారులు తీరుపై విమర్శలు వెల్లి వెతుతున్నాయి.

### అక్రమాలను అడ్డుకునేదెవరు

కూకట్పల్లి టౌన్ ప్లానింగ్ లో 23వ సర్కిల్ పరిధిలోని గోపాల్ నగర్ వెంకట రమణ కాలనీలో సాగుతున్న అక్రమ కట్టడాల నిర్మాణాలను అడ్డుకునేది ఎవరనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి టౌన్ ప్లానింగ్ లోని మెజారిటీ అధికారులు అవినీతి ముఠాగా ఏర్పడి అక్రమ నిర్మాణ దారుల నుండి ముడుపులను స్వీకరిస్తూ కళ్ళముందే జరుగుతున్న ఈ అక్రమాలను పట్టించుకోవడం లేదు మరి అడ్డగోలు దందాలను అరికట్టే వారు ఎవరనే ప్రశ్నలకు ఇక్కడ సమాధానం లేదు ఎవరి ఇష్టానుసారంగా వారు అక్రమ నిర్మాణాలను చేపట్టేసుకుంటూ అవినీతి అధికారులను మామూళ్ల తో నోరు మూయిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు కూకట్పల్లిలో సాగుతున్న అనైతిక అక్రమ నిర్మాణాల దందాపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.






# జూబ్లీహి(ట్)ల్స్ కొట్టేస్తాం

## చేసిన సంక్షేమమే మనకు సాయం

- నవీన్ యాదవ్ విజయం తథ్యం
- బోరుబండ డివిజన్లో హోరెత్తుతున్న ప్రచారం
- ముమ్వా విజయబాబు నేతృత్వంలో ఇంటింటికి హస్తం

**డిడి 9 వార్త బోరుబండ డివిజన్ :** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించబోతున్నాయని బోరు బండ ఎలక్షన్ ఇంచార్జ్ టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబు ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా మువ్వా ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటూ కార్యకర్తలను సమన్వయం చేస్తున్నారు. బుధవారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి లతో కలిసి కలిసి బోరుబండ డివిజన్లోని సాయి బాబా నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జూబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ప్రజల ఆకాంక్ష కూడా అదేనని ఈ సందర్భంగా మువ్వా స్పష్టం చేశారు. నవీన్ యాదవ్ గెలుపు ద్వారానే జూబ్లీహిల్స్ అభివృద్ధి వైపు పయనిస్తోందని అభిప్రాయాలు ఆ నియోజకవర్గంలో వ్యక్తమవుతున్న దృష్ట్యా ఇక్కడ కాంగ్రెస్ గెలుపు సుస్పష్టమని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కోరారు నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంటింటికి హస్తం అనే తీరులో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. నవీన్ గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ విస్తృతమైన ప్రచారానికి తనదైన శైలిలో మువ్వా విజయబాబు శ్రీకారం చుడడంతో బోరుబండ డివిజన్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించిన ప్రచారం హోరెత్తిపోతుంది.











## అధిక ధరలు పెంచడం పై యూత్ కాంగ్రెస్ వినతి పత్రం



- అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన గొల్లపల్లి నరేష్ కుమార్; కలెక్టర్‌కు వినతిపత్రం

**అశ్వాపురం నవంబర్ 05 ( డిడి9 వార్త )**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కీలకమైన ఇటుకల ధరలు అడ్డగోలుగా పెంచడంపై యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇటుక బట్టీల యజమానులు అధిక రేట్లకు విక్రయిస్తూ సామాన్య ప్రజలను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను దోచుకుంటున్నారని ఆరోపిస్తూ, సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇటుక బట్టీల నిర్వహణ, విద్యుత్ సరఫరాకు సంబంధించిన నియమ నిబంధనలను పాటించడం లేదని పేర్కొంటూ, అశ్వాపురం అటవీ శాఖ అధికారి ఉపేందర్ , విద్యుత్ శాఖ అధికారి ఏఈ కి గొల్లపల్లి నరేష్ కుమార్ ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఇటుక బట్టీల యజమానుల దోపిడీని అరికట్టాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, సోమవారం జరగనున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల బాధితులతో కలిసి గౌరవ జిల్లా కలెక్టర్ గారిని కలుస్తామని తెలిపారు. ఇటుక బట్టీల యాజమాన్యం చేస్తున్న ఈ దోపిడీపై కలెక్టర్ గారి దృష్టికి సమస్యను తీసుకెళ్లి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అధిక ధరలతో ఇళ్లు కట్టుకోలేక లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను ఆయన వివరించారు.

## ముగిసిన శిక్షణ అధికారుల క్షేత్ర స్థాయి పర్యటన



**డిడి 9 వార్త ఆదిలాబాద్:-**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలఅమలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ఆధారం, స్థితిగతులను గత మూడు రోజులుగా మండలంలోని కుమారి గ్రామంలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ క్యాడర్అధికారులు పర్యటించి పరిశీలించారు. మంగళవారంతో వారి క్షేత్రసాథయి పర్యటనముగిసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులను శాలువలతో ఘనంగాసత్కరించారు. అనంతరం మండలంలో వివిధ శాఖల మహిళ అధికారులు, విద్యార్థులు,శిక్షణ అధికారులతో కలిసి స్థానిక రైతు వేదికలో బతుకమ్మ ఆడారు. తెలంగాణ రాష్ట్రసంస్కృతి, సాంప్రదాయాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓచంద్ర శేఖర్, ఎంపీఓ శ్యామ్ సుందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్, వివిధశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుక్కల బారిన పల్లెలు..!!

- ప్రాణాలపై ముప్పు, ప్రభుత్వాల నిర్లక్ష్యం
- * రక్షణ చట్టాలే కుక్కలకు వరమై, మనుషులకేశాపమయ్యాయి
- పల్లెలు, తండాలలో భయాందోళనలు - సాయంత్రంతర్వాత బయటకు రావాలంటే భయం• ప్రభుత్వం, అధికారులు నిద్రలో - లప్రాణాలనుకాపాడమని ప్రజల పిలుపు



**డిడి9 వార్త ఆదిలాబాద్ జిల్లాలో :-**

ఆదిలాబాద్ జిల్లాలో బోత్ నియోజకవర్గం లోని పలు మండలాలలో కుక్కల బారి రోజురోజుకీ తీవ్రరూపం దాల్చుతోంది. గిరిజన గ్రామాలు,తండాలు, పల్లెలలో విపరీతంగా పెరిగిపోతున్న వీధికుక్కలు ప్రజల ప్రాణాలకుశాపంగా మారాయి. చిన్న పిల్లలతో బయటకు రావాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. మేకలు, గొర్రెలు, కోళ్లు మాత్రమే కాదు మనుషులమీదకే గుంపులుగాదాడి చేస్తున్న కుక్కలు ప్రజల జీవితాలను భయంకరంగా మార్చేశాయి. జంతు రక్షణచట్టాలు జంతువులకు రక్షణగా మారగా, మనిషికి మాత్రం రక్షణ లేకుండాపోయింది. ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో గుంపులుగా తిరిగే కుక్కలు రాత్రివేళల్లోదాడులు చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నాయి. కుక్కల కాట్లతో గాయపడిన చిన్నపిల్లలు, వృద్ధులు చికిత్స కోసం దవాఖానల్లో చేరాల్సి వస్తోంది. స్థానికులుచెబుతున్నారు "ఎవరైనా సాయంత్రం బయటకు వస్తే ప్రాణాలుకాపాడుకోవడంకష్టంగా మారింది. గ్రామ పంచాయతీ అధికారులు చూడటమే గాని చర్యలుతీసుకోవడం లేదు. ప్రభుత్వాలు కూడా ఈ ముప్పును పట్టించుకోవడం లేదు" అని.అధికారులు అయితే ఎటూ చూడనట్టే వ్యవహరిస్తున్నారు. కుక్కలను నియంత్రించాల్సిన వారు కూడా నిమ్మకు నీరెత్తినట్లు నిశ్చలంగా ఉన్నారు. కొన్ని చోట్ల చిన్న పిల్లలపై దాడులు జరిగినప్పటికీ, కుక్కలను పట్టుకోవడం, నివారణ చర్యలు చేపట్టడంవంటి చర్యలు కనిపించడం లేదు.రాష్ట్రవ్యాప్తంగా ఇదే దృశ్యం కనిపిస్తోంది. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ కుక్కల దాడులు పెరుగుతూనే ఉన్నాయి. ప్రజలు ప్రభుత్వాన్నివేడుకుంటున్నారు "కుక్కల బారి నుండి మానవ ప్రాణాలను కాపాడండి, కుక్కలనియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి" అని. రేవంత్ ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణచర్యలు తీసుకోవాలని, గిరిజన తండాలు, పల్లెలలో ప్రాణాలను కాపాడే విధంగా పెద్దఎత్తున కుక్కల నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి



- జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**డిడి 9 వార్త ఆదిలాబాద్:-**

ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జి (RUB), ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పాయల శంకర్‌తో కలిసి రైల్వే, రహదారులు, భవనాలు, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా RUB, ROB ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సుమారు రూ.94 కోట్ల వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. భూసేకరణ, సాంకేతిక అనుమతులు తుది దశలో ఉన్నాయని వెల్లడించారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభించి 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైల్వే అధికారులు మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలతో సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. శాసనసభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని తెలిపారు. మొత్తం రూ.94 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పూర్తికానుందని పేర్కొన్నారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభమవుతాయని, అవసరమైన భూసేకరణకు కూడా కేంద్రం నుంచే నిధులు అందనున్నాయని వివరించారు. రైతులు, విద్యార్థులు, రోగులు, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే పట్టణం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో మొదటిసారిగా పూర్తిగా కేంద్ర బడ్జెట్‌తో ఈ తరహా ప్రాజెక్టు నిర్మించబడటం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రైల్వే సీనియర్ ఇంజనీర్ సాంబ శివరావు, ఆర్ అండ్ బి అధికారులు నర్సయ్య, రాజేశ్వర్, వెంకట వేణు, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగాలి.

- పోచారం శ్రీనివాస్ రెడ్డి.

**కామారెడ్డి,(బాన్సువాడ)నవంబర్ 05(డిడి9 వార్త) :**

ఉచిత చేప పిల్లలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ శాసన సభ్యులు, పోచారం శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి బుధవారం బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువులో 25,549 (80 నుండి 100 మీ.మీ) చేప పిల్లలను విడుదల చేయడం చేశారు .ఈ సందర్భంగా శాసన సభ్యులు పోచారం మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని పథకాలు సక్రమముగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. చెరువులను మధ్య దళారులకు ఇవ్వకుండా సహకార సంఘాల సభ్యులు మాత్రమే చేపలు పెట్టుబడి చేసుకొని మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఆన్నారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్ విక్టర్, డిప్యూటి కలెక్టర్ రవితేజ, జిల్లా మత్స్య శాఖ అధికారి, పి. శ్రీపతి, మత్స్య అభివృద్ధి అధికారి, నిజాం సాగర్ కే.డోలిసింగ్, మత్స్య క్షేత్ర అధికారి ఏ.ప్రవీణ, మత్స్య శాఖ సహాయకులు, సురేష్, జయరాం , జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సత్య నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు, పసుపుల సాయిలు, ఉమ్మడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యకులు పల్లి కొండ సాయిబాబా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు



# గాడి తప్పుతున్న విద్యార్థులు

- •తల్లిదండ్రుల అతి గారాభమే కారణమా
- •విద్యార్థుల ప్రవర్తనతో దిగజారుతున్న ఉపాధ్యాయుల విలువలు

**DD9 వార్త ఆదిలాబాద్:-**

ఒకనాడు క్రమశిక్షణకు, ఉన్నత విలువలకుని లయాలుగా ఉన్న విద్యా సంస్థలు నేడు విద్యార్థుల అదుపుతప్పినప్రవర్తనతో గాడి తప్పుతున్నాయి. ఇచ్చోడ మండలంలో ఇటీవల వెలుగుచూస్తున్న పరిణామాలు సమాజ గమనానికి ప్రమాద ఘంటికలు మోగిసున్నాయి. ఫ్యాషన్ పేరుతో వస్తున్న వింత హెయిర్ స్టైల్స్, చిరిగిన జీన్స్ ఉపాధ్యాయులను సైతం లెక్కచేయని ధోరణి విద్యా వ్యవస్థను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఎంత హెచ్చరించినా మార్పు రాకపోవడంతో, ఉపాధ్యాయులు నిస్సహాయ స్థితిలో ఉండి పోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ పరిణామాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, వైద్యులను సైతం ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల్లో భయం, గౌరవం కరువ వడంతో మత్తు పదార్థాలకు అలవాటు పడడం, సిగరెట్ తాగడం, బైక్ లపై ముగ్గురు అతివేగంగా నడపడం, ప్రమాదాలకు కారణం కావడం వంటి సంఘటనలుపెరుగుతున్నాయి. రాత్రి ఆలస్యంగా పడుకుని, ఉదయం ఆలస్యంగాలేవడం, ఉపాధ్యాయులను బెదిరించడం వంటి ఘటనలు తీవ్రమైనసామాజిక సమస్యకు అద్దం పడుతున్నాయి. గురువును గౌరవించని సమాజంవినాశనానికి గురవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**ఉపాధ్యాయుల చేతులు కట్టేసిన కొట్టొద్దు నిబంధన**



పిల్లలకు చదువు చెప్పే విషయంలో ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడినిఎదుర్కొంటున్నారు. "కొట్టొద్దు! తిట్టొద్దు! కనీసం మందలించొద్దు, ప్రేమతో చెప్పాలి" వంటి నిబంధనలు వారి పనిని మరింత కష్టతరం చేస్తున్నాయి.హోమ్ వర్క్ అడిగినా, క్రమశిక్షణ కోసం కఠినంగా వ్యవహరించినాచట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవాల్సి వస్తుందన్న భయం టీచర్లనువెంటాడుతోంది. ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఇబ్బందులు తప్పవనేఆందోళనతో పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ రావాలంటే దండన, భయభక్తులు ఉండాలనేవాదన బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ నిబంధనలు విద్యా ప్రమాణాలపతనానికి పరోక్షంగా కారణమవుతున్నాయనే విమర్శ ఉంది.

**పిల్లలకు గౌరవ, మర్యాదలు అలవాటు చేయాలి**

రేపటి సమాజానికి కేవలం పూజలు, ప్రార్థనలు మాత్రమే కాకుండా,బాధ్యత, మర్యాద, గౌరవం, కష్టం, నష్టం, ఓర్పు, సహనం, మానసికదృఢత్వం, కుటుంబ బంధాలు, దైవ భక్తి, దేశ భక్తి వంటి విలువలనుఅలవాటు చేయాలి. క్రాంతి కుమార్ ప్రాథమిక వైద్యులు, ఇచ్చోడ

**అత గోరాటం:**

పిల్లల మార్పునకు 40 శాతం తల్లిదండ్రులే కారణం! నేటి పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60 శాతం కారణమైతే,40 శాతం తల్లిదండ్రులే బాధ్యత వహిస్తున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు."మావాడు చదవకున్నా పర్లేదు, కొట్టవద్దు" అని కొంతమంది తల్లిదండ్రులుఆనడం, సొంత డబ్బుతో వింత హెయిర్ స్టైల్స్ చేయించడం వంటి చర్యలుక్రమశిక్షణ లోపానికి పరోక్షంగా సహకరిస్తున్నాయి.

**సోమరిపోతులుగా మారుతున్న అలవాట్లు:**

పిల్లలు తమ సొంత లంచ్ బ్యాగులు శుభ్రం చేసుకోకపోవడం, చిన్నపాటిఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేయకపోవడం, ఆలస్యంగాపడుకోవడం, ఆలస్యంగా లేవడం వంటి అలవాట్లుసోమరిపోతులుగా మారుస్తున్నాయి.

**స్టేటస్ భ్రమ:**

పిల్లలను బయట తమ హోదా గొప్పగా కనిపించాలనే "రిచ్ లుక్, స్టేటస్" భ్రమలోతల్లిదండ్రులు తమ పిల్లల చేత ఇంటి పనులు చేయించడంమానుకుంటున్నారు. ఈ అతి ప్రేమ, అజ్ఞానం వారి భవిష్యత్తును నాశనంచేస్తున్నాయి.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం:**

విలువలు కోల్పోతున్న యువ! క్రమశిక్షణ లోపం కేవలం ప్రవర్తనకే పరిమితంకాకుండా, యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫాస్ట్ ఫుడ్కఆలవాటు పడడం, సమతుల్య ఆహారం తీసుకోకపోవడం, పెరుగు/మజ్జిగవంటి ఆరోగ్యకరమైన వాటిని నిరక్ష చేయడం వల్ల అల్సర్, బీపీ,చిన్న వయసులోనే అద్దాలు వంటి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కష్టం,డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోవడం కారణంగా యువత 15ఏళ్లకే ప్రేమ, సిగరెట్లు, డ్రగ్స్, నేరాలు వంటి వాటికి అలవాటుపడుతున్నారని, అణకువ, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడంలేదనేది చేదు నిజం. క్రమశిక్షణ కరువు అనేది వ్యక్తిగత సమస్య కాదని,మొత్తం సమాజ ఆరోగ్యానికి సంబంధించిన అంశం. సాంకేతికత ప్రభావంపిల్లల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. ఈ సమస్యపై తక్షణమేతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసికట్టుగా దృష్టి సారించి,పిల్లలకు విలువలతో కూడిన జీవితాన్ని అందించేందుకు కృషి చేయాల్సినఅచవరం ఎంతె

### భయంతోనే పిల్లలకు బాధ్యత :



పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల భయం ఉన్నప్పుడే బాధ్యతలు తెలిసి వస్తాయి. తల్లిదండ్రులు ముందుగా టీచర్ అంటే గౌరవం, భయం ఉండేలా పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలి, పిల్లల భవిష్యత్తుబాగుండాలంటే ఉపాధ్యాయులు దండించినా పెద్దగా పట్టించుకోవద్దు. పిల్లలతల్లిదండ్రులు పిల్లలు రాత్రిల్లు బయట తిరగకుండా చూసుకోవాలి.

**పురుషోత్తం, ఎస్.ఐ, ఇచ్చోడ,పోలీస్ స్టేషన్.**

### ఉపాధ్యాయులను నిందించవద్దు :




విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఉపాధ్యాయులు ఆరాటపడతారని, పిల్లలవిద్యపై ఉపాధ్యాయులను నిందించవద్దు. ఈ సమస్యకు పరిష్కారం తల్లిదండ్రుల నుండే మొదలవ్వాలి. ఉపాధ్యాయులను నిందించే ధోరణిని మానుకోవాలి.

**ఇచ్చోడ ఎంఈఓ.కాసావత్.బిక్కు**

# కార్తీక శోభితం

- పులకించిన గోదావరి తీరం
- పూణ్యస్నానలు ఆచరించిన భక్తులు
- శివ నామస్మరణ తో మార్మోగిన ఆలయం

**కాళేశ్వరం, నవంబర్ 5:**





పవిత్ర కార్తీక పౌర్ణమిని పురస్కరించుకోని మహదేదపూర్ మండలం కాళేశ్వరంలోని ధక్షణా కాశీగా పెరొందిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయం బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భరంగా భక్తులతో పోటెత్తింది. ఇతర రాష్ట్రలు, వివిధ జిల్లాల తో పాటు సమీప మహరాష్ట్రం

లోని పలు ప్రంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరవడంతో త్రివేణి సంగమం పులకించింది. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయం కళకళ లాడింది. గోదావరి పుష్కర ఘాట్ పై భక్తులు పుణ్యస్నానలు చేశారు. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానలు ఆచరించి గోదావరి మాతకు దీపాలు వదిలి, సైకత లింగాలను పూజించి పరవశించిపోయారు. పవిత్ర కార్తీక మాసం పౌర్ణమి రోజున శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి 9.45 లక్షల వరకు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే ఆలయంలో పలువుపు ప్రత్యేక పూజలు చేశారు. జడ్పీ సీఈవో విజయ లక్ష్మి, తదితరులు స్వామి వార్లను దర్శణం చేసుకున్నారు.

**స్వామి వారికి కలశాభిషేకం..**

కార్తీక పౌర్ణమి పురస్కరించుకోని ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల తో ఉదయం 5 గంటలకు గోదావరి నదికి వెళ్లి ఐదు కలశాల లో నది నీరు తీసుకవచ్చారు. అనంతరం ఆలయం లో వేద మంత్రోచ్చరణ నడుమ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం లో శివ కల్యాణం ఆలయ అర్చకుల కృష్ణముర్తి కర్మ అంగరంగ వైభవంగా జరిపించారు. సాయంత్రం 5 గంటలకు సత్యనారాయణ వ్రతాలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 300 మంది భక్తులు సత్యనారాయణ వ్రత్రాలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో ఉన్న ఉసిరి, మారెడె చెట్టుకు మహిళలు లక్షవోత్తులు, లక్ష ముగ్గులు : దీపాలంకరణ చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఆలయ నుంచి తిరిగి నది మాతకు హరతి ఇచ్చారు. ఆలయంలో పలువురు అధికారులు ప్రత్యేక హజలు చేశారు.

## షాపులు తెరుసుకోవచ్చు డిఎస్పి రవీందర్ రెడ్డి

**మణుగూరు / నవంబర్ 5 డి డి 9 వార్త (ప్రతినిధి)**

మణుగూరు కార్యాలయం విషయంలో జరిగిన గొడవల వల్ల ఆ ప్రాంతంలోని షాపుల అన్ని మూసేశారు దీంతోపాటు షాపులు యాజమాన్యలు ఇబ్బందులు గురవుతున్నారాని. అందుకు బుధవారం మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి , వారు కార్యాలయం వద్దకు చేరుకొని వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులు పరిశీలించారు. వారు షాపులు తెరుసుకోవచ్చని సూచించారు. షాపులో ముందు ఎక్కువ జనాభా లేకుండా చూసుకోవాలని వ్యాపారస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ నాగబాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....



# వాజేడు గురుపౌర్ణమి వేడుకల్లో భక్తుల రద్దీ



- **కుటుంబ సమేతంగా పాల్గొన్న బడే నాగజ్యోతి, బత్తుల సాయిదేవి,కొట్టెం సునీత దంపతులు**
- **వాజేడు మండల ప్రగలపల్లిలో ప్రత్యేక పూజలు**
- **వేదమంత్రాలతో మార్మోగిన ఆలయాలు**
- **స్వామి వారికి నైవేద్యం సమర్పించిన ప్రముఖులు**
- **ఘనంగా అభిషేకాలు, అర్చనలు, దీపారాధనలు**

**వాజేడు,నవంబర్ 5,(డిడి9 వార్త):**

మండలంలోని ప్రగలపల్లి గ్రామంలో గురుపౌర్ణమి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ములుగు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి దంపతులు,వాజేడు మండల మాజీ వైస్ ఎంపీపీ బత్తుల సాయిదేవి దంపతులు, వాజేడు ఎంపీపీఎస్ ఎల్ఎఫ్ఎల్ హెడ్ మస్టర్ కొట్టెం సునీత దంపతులు,కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు,మండలంలోని శివాలయాలు అన్ని భక్తులతో కిక్కిరిసిపోయాయి.వేదమంత్రాలతో ఆలయాలు మార్మోగగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, దీపారాధన కార్యక్రమం జరిపారు. ఆలయ పూజారి సాయి భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గంటా సర్వేష్నాయుడు,బీసీసంఘం మండల అధ్యక్షులు అనుముల కృష్ణా, బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు,ఎట్టి జగదీశ్ దంపతులు, ఉదయ్ కుమార్ ,శాంతి,ఉమా,సుజాత మండలంలోని అన్ని గ్రామల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు



# కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ బాటలో నడవడమే నిజమైన నివాళి!

- **పెద్దపల్లి జార్జి రెడ్డి పి.డి.ఎస్.యు కార్యాలయంలో ఘనంగా నివాళులు**




**పెద్దపల్లి,నవంబర్ 05(డీడీ9 వార్త):**

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి నేత, ప్రగతిశీల ఉద్యమ నిర్మాత, విప్లవజ్యోతి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ చూపిన బాటలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నరేష్రత్న పేర్కొన్నారు. ఈ రోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యు కార్యాలయంలో జంపాల చంద్రశేఖర్ జయంతి సందర్భంగా ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ రత్న మాట్లాడుతూ... పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, విద్యార్థి ఉద్యమ దీప్తి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ చూపిన విప్లవ మార్గం, ఆశయాలు మనకు శాశ్వత ప్రేరణ. 'భానిస కోక భానిసను తయారు చేసే ఈ విద్యా విధానం పోవాలి' అని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘోషించిన జార్జి రెడ్డి, చంద్రశేఖర్, శ్రీపాద శ్రీహరి లాంటి విద్యార్థి అమరుల ఆశయ సాధనకై విద్యార్థి లోకం సంఘటితం కావాలి అన్నారు. చంపాల చంద్రశేఖర్ జీవిత విశేషాలను ప్రస్తావిస్తూ ఎతొండ గ్రామంలోపుట్టి, బోధన్లో ప్రాథమిక విద్య, నిజామాబాద్లో ఉన్నత విద్య పూర్తి చేసిన ఆయన ఇంజనీరింగ్ చదవాలన్న సంకల్పంతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరారని,

చదువులో దిశా నిర్దేశకుడిగా, ఉద్యమంలో ధైర్యవంతుడిగా పేరుగాంచారని తెలిపారు. జంపాల కుటుంబం సంప్రదాయమైనదే అయినా, ఆయన ప్రజా ఉద్యమం కోసం నిబద్ధతతో పనిచేసి, సమాజ మార్పు కోసం ప్రాణత్యాగం చేశారని నరేష్ రత్న పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయ సాధనకై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యు జిల్లా సభ్యులు ప్రవీణ్, శివ కేశవ, రాకేష్, రామ్ చరణ్, రాజకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు





- **బారి సంఖ్యలో పాల్గొన్న భక్తులు...**

**మణుగూరు / నవంబర్ 5 (డి డి 9 వార్త)**

మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ రోజు పట్టణం లోని దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునుండే మహిళలు భక్తి శ్రద్ధలతో నదీ స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి,అనంతరం పుట్టలో పాలు పోసి తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు.గోదావరి తీరం లోని కొండాయిగూడెం, మణుగూరు , మిగతా అమ్మవారి దేవాలయంలో ఆలయాల వద్ద కూడా భక్తులు నదిలో పుణ్య స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వదిలి ప్రత్యేక పూజలు చేశారు. దాంతో ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, మరియు గ్రామ పంచాయతీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు....

# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య అవగాహన సదస్సు

**వాజేడు, నవంబర్ 5 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ఏడ్చులపల్లి కొత్తూరు గ్రామంలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు ప్రోటీన్ పౌడర్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాజేడు ప్రభుత్వ వైద్యాధికారి డా. కొమరం మహేందర్, కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు హాజరయ్యారు. అధికారులు మాట్లాడుతూ — ప్రోటీన్లు మన శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలు అని, ఇవి కణజాల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పాలు, పండ్లు, ఆకు కూరలు, పప్పులు, మాంసం, చేపలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. "తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది" అని వారు వివరించారు. బాలింతలు సరైన విశ్రాంతి తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం, పోషకాహారం తీసుకోవడం, వైద్యుల సూచనలు పాటించడం ఎంతో ముఖ్యం అని వైద్యాధికారులు సూచించారు. కాఫెడ్ డైరెక్టర్ లూర్ధు రాజు ఆదేశాల మేరకు ఈ సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది హనుమంతు, యానిమేటర్లు సి.హెచ్. భాస్కర్, అకౌంటెంట్ సుజల, స్వరూప, రమాదేవి, ఉష, ఇందిరా, పద్మ తదితరులు పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు



# జిడికె-11వ ఇంక్లైన్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- **గని మేనేజర్‌తో చర్చించిన ఎఐటియుసి నేత మడ్డి ఎల్లా గౌడ్**

**పెద్దపల్లి, నవంబర్ 5 (డీడీ9 వార్త):**




సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని జిడికె 11వ ఇంక్లైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ గని మేనేజర్‌ను కోరారు. బుధవారం ఆయన మేనేజర్‌ను కలసి కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ... గనిలో గాలి సరఫరా సరిగా లేకపోవడం వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "మెరుగైన గాలి సరఫరా లేకుండా విధులు నిర్వహించమని యాజమాన్యం ఒత్తిడి చేయడం సరైంది కాదు. వెంటనే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కార్మికులకు తగినన్ని పని ముట్లు అందించడం లేదని, వాటిని పూర్తిగా సరఫరా చేయాలని కోరారు. విధులకు వెళ్తున్న కార్మికులకు చైర్ కార్లు సరిపడా లేవని, వాటి సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గని మేనేజర్ స్పందిస్తూ, వారంలోపు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జీఎం కమిటీ సభ్యుడు సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్, నాయకులు ఎం. చక్రపాణితో పాటు మైన్ సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాలూర ఆలయాల్లో కార్తీక కాకడ హారతి ముగింపు




**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 04(డిడి9 వార్త) :**

సాలూర మండల కేంద్రం లోని సాయిబాబా, హనుమాన్ ఆలయాల్లో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గత పౌర్ణమి ప్రారంభమైన కాకడ హారతి ప్రత్యేక పూజలు బుధవారం కార్తీక పౌర్ణమితో ముగిసాయి. భక్తులు నెలరోజుల పాటుగా ఆలయాల్లో ఉదయం 4 గంటలకు భజన, సంకీర్తనలు చేసిన అనంతరం కాకడ హారతి ఇచ్చి దైవంపై ఉన్న తమ భక్తిని చాటారు. సాయిబాబా ఆలయంలో భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి చివరి రోజైన కాకడ

## అత్యవసర సైరన్ పరీక్ష భయపడాల్సిన అవసరం లేదు!

- **ప్రతి నెల మొదటి బుధవారం సైరన్ పరీక్ష**
- **రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్. సి.ఎల్) ప్రకటన**

**పెద్దపల్లి,నవంబర్ 05(డీడీ9 వార్త):**

RFCL

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్. సి.ఎల్) పరిధిలో అత్యవసర సైరన్ పరీక్ష ప్రతి నెలా మొదటి బుధవారం నిర్వహించబడుతుంది. ఈ నెల సైరన్ పరీక్ష నవంబర్ 5వ తేదీ (బుధవారం) ఉదయం 11 గంటల నుండి 11:02 గంటల వరకు జరుగనుంది. సైరన్ పరీక్ష ఉద్దేశం — సైరన్ సక్రమంగా పనిచేస్తుందో లేదో, దాని శబ్దం ఎంతదూరం వినిపిస్తుందో తెలుసుకోవడం. సైరన్ 2 నిమిషాల పాటు నిరంతరంగా పని చేస్తుంది. ఈ సమయంలో ఏ ఉద్యోగి లేదా స్థానికులు భయపడాల్సిన అవసరం లేదని, సైరన్ వినిపించినా తమ పనిని యథావిధిగా కొనసాగించవలసిందిగా సంస్థ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మార్కండేయ శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా!



- **సామూహిక సత్యనారాయణ వ్రతం, దీపారాధన, జ్వాలాతోరణం మహోత్సవానికి భక్తుల రద్దీ**

**పెద్దపల్లి,నవంబర్ 05(డీడీ9 వార్త):**

మార్కండేయ కాలనీ శివాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు చిగురాల రాఘవాచార్యులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల పూజలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించారు. కార్తీక దీపోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు లక్ష దీపారాధన, పల్లకి సేవ, జ్వాలాతోరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బండారి రాజమల్లు, కొండి లక్ష్మీపతి, రాజిరెడ్డి, ఆర్.ఎస్. మూర్తి తదితరులతోపాటు సుమారు 200 మంది భక్తజనులు పాల్గొన్నారు. అయితే, వ్రతం కోసం టికెట్ ధరను రూ.1000గా నిర్ణయించడంతో కొంతమంది భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల అభిప్రాయాలను పరిశీలించి, రాబోయే కార్యక్రమాల్లో సదుపాయాలను పునరాలోచించాలని కొందరు సూచించారు.



## అమరవీరుల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

- **పుట్ట వరదయ్య**

**నిజామాబాద్ , నవంబర్ 04(డిడి9 వార్త) :**

దోపిడీ, పీడన లేని సమసమాజ స్థాపన కోసం పోరాడిన అమరవీరుల పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి పుట్ట వరదయ్య పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగరంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పుట్ట వరదయ్య మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తికోసం, విముక్తి కోసం ఎంతో మంది వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. దేశంలోని బడా బూర్జువా, భూస్వామ్య, పాలకవర్గ పార్టీలు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. పేద ప్రజలకు భూములు పంచకుండా, కార్పోరేట్ వర్గాలకు మాత్రం వేలాది ఎకరాల భూములను కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో పేదరికం, దారిద్ర్యం, నిరుద్యోగం, అవినీతి, అసమానతలు రోజురోజుకు పెరిగిపోతుండడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతున్నారని అన్నారు. సమాజ మార్పు కోసం జరిగిన చారిత్రక పోరాటాలైన నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ పోరాటాలలో ఎంతో మంది వీరులు అమరులయ్యారని తెలిపారు. చంద్ర పుల్లారెడ్డి, నీలం రామచంద్రయ్య, రామనర్సయ్య లాంటి భారత విప్లవోద్యమ అగ్ర నాయకుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ఉపాధ్యక్షులు శివరాజు, పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు సతీష్ తో పాటు మోజీరాం, వినోద్, నరేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# నాగరికతకు దూరంగ నరకం అనుభవిస్తున్నారు

- **అభివృద్ధి కి నోచుకోని ఆ రెండు గ్రామాలు**
- **బాహ్యప్రపంచం ఏంటో తెలియకుండా బ్రతుకుతున్నారు**
- **వర్షం వస్తే జలదిగ్బంధం లో మనుబోతులు పాడు**
- **ఈ పంచాయితీ లో కనీస వసతులు కరువు**
- **పారిశుధ్యం గూర్చి పట్టే లేదు**
- **రహదారి సౌకర్యం మాట దేవుడెరుగు**
- **కనీసం నడవడానికి సరైన బాట కూడా లేదు**
- **వైద్యసేవలు కోసం వందల మైళ్లు నడవాలి.**
- **అత్యవసరం అయితే గ్రామంలోకి 108 అంబులెన్స్ రాలేని పరిస్థితి.**
- **వాహన సదుపాయం లేదు**
- **గిరిజన చట్టాలు అమలు లేవు**
- **ఐటిడిఏ పిఓకి ఈ గ్రామం ఉందనే తెలీదు అనుకుంటా.**
- **లేదంటే అభివృద్ధి మీద ఆయన చూపు ఉండేది కదా**



మానవుడు ఆధునిక యుగం లో డిజిటల్ తో పోటీపడి అభివృద్ధి అవుతున్న క్రమంలో కొన్ని గ్రామాలు ఇంకా అందకారం లోనే బ్రతుకుతున్నాయి అంటే నమ్మశఖ్యంగా లేదు కదా కాని అదే నిజం ఇంకా అభివృద్ధి కి నోచుకోని గ్రామాలు చాలానే ఉన్నాయి అందులో ఒకదాని గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం

**అశ్వాపురం,నవంబర్ 5,(డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అశ్వాపురం మండలం మనుబోతులపాడు గ్రామ పంచాయితీ లోని రెండు గ్రామాలకు కనీస వసతులు ,వైద్యం,రహదారి సదుపాయాలు లేవు కనీసం ఏదైనా అత్యవసర పరిస్థితి సంభవిస్తే పది కిలోమీటర్ల మేర కాలినడకన వైద్యం కోసం పరుగులు తీయాల్సిన దుస్థితి ఈ గ్రామ పంచాయితీ ప్రజలకు సంభవించింది. వర్షాకాలంలో నరకయాతన అనుభవిస్తున్న గెలిచిన ప్రజలు. ఈ రెండు గ్రామాల ప్రజల పాలిట వర్షాకాలం శాపంగా మారింది. ప్రధాన రహదారి లేకపోవడంతో గ్రామాల మధ్యలో ఉన్న వాగులు పొంగి గ్రామాన్ని జగ్బంధంలో ఉంచుతున్నాయి. అంతే కాదు వర్షం పడితే కాలి నడక కూడా కష్టమే బుజాల్లోతు నీళ్ల ల్లో వాగు దాటి అశ్వాపురం చేరుకుంటే తప్ప వారికి కనీస అవసరాలు తీరవు . ప్రధాన రహదారి లేకపోవడం వలన అత్యవసరం అయితే గ్రామాల్లోకి 108 అంబులెన్స్ లు కూడా రాలేని పరిస్థితి. పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలను సైతం వైద్యం కోసం డోలి కట్టుకుని మోసుకుని వెళ్ళే పరిస్థితి వచ్చింది అంటే మనం ఎంత గొప్పగా అభివృద్ధి అయిన ఎన్ని గొప్పలు చెప్పుకున్నా ఇలాంటి గ్రామాలు వెక్కిరిస్తూనే ఉంటాయి మన ప్రభుత్వాలు రోజు అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్నాయంటూ ఘంటారావం మోగిస్తుంటాయి నాయకులు మేము చేసిన అభివృద్ధి మరే ప్రభుత్వం లో చెయ్య లేదని చెప్తుంటాయె వారికి ఈ గ్రామాలు కనిపించవా లేక అధికారులు,ప్రజాప్రతినిధులు నాయకులు ఎక్కడ ఈ గ్రామాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనే భయంతో వెలివేసేరా అని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు అంతేకాదు వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురదమయం అయ్యి కనీసం నడవడానికి వీలుకాకపోవడం వలన ఉన్న 250 కుటుంబాలు కుటుంబానికి రూ.500 వేసుకుని స్వంత కర్చులతో మట్టి పోయించుకుంటారే తప్ప ఏ ఒక్క అధికారి ఏ ఒక్క నాయకుడు వచ్చి తట్టెడు మట్టి పోసిన దాఖాలాలు లేవని వాపోతున్నారు. రోడ్డు నిర్మాణ విషయంలో ఈ గ్రామాల ప్రజలకు అటవీ చట్టాలు అడ్డంకిగా మారాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోడ్ల కోసం నిధులు మంజూరైనప్పటికీ అటవీశాఖ అభ్యంతరాలు చెప్పడంతో నిర్మాణ అనుమతులు రాలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో నిధులు మంజూరైన కేవలం అటువి చట్టం కారణంగా అభివృద్ధి కుంటుపడుతుంది. ఎన్నికల సమయంలో తమ గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి ఓట్లు దండుకున్న నాయకులు, అధికారం వచ్చాక తమ్ముడు వారిచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేశారని గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకే గిరిజన ఎమ్మెల్యేలు కానీ మా గిరిజనులు గురించి మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అంట వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకెన్నాళ్లు మా గ్రామాల పై వివక్ష చూపిస్తారని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు, ఐటీడీఏ అధికారులు మా గ్రామాలను సందర్శించి మా కనీస వసతులు రహదారి నిర్మాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయం కోసం త్రీఫేస్ కరెంట్ సమస్యలు పరిష్కరించాలని మొరపెట్టుకుంటున్నారు.







## ఆధ్యాత్మిక సేవలో ముందంజ గాదె దంపతులు!



- **స్వంత ఖర్చుతో రూ.20 వేలతో పోచమ్మ దేవాలయానికి రేకులు ఏర్పాటు**

**పెద్దపల్లి,నవంబర్ 05(డీడీ9 వార్త):**

గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవల పట్ల అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె స్రవంతి (మాధవి)-సుధాకర్ దంపతులు ఆదర్శంగా నిలిచారు.

ఆకెనపల్లి మధ్యలపల్లె పోచమ్మ దేవాలయానికి స్వంత ఖర్చుతో రూ.20,000 వ్యయంతో రేకులు వేయించారు. దేవాలయ అభివృద్ధి పట్ల చూపిన సేవా భావం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ, గ్రామ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్న సుధాకర్ దంపతుల సేవాగుణం విశేషంగా నిలుస్తోంది. దేవత సేవను ధర్మంగా భావించి స్వయంగా రేకులు వేయించడం భక్త జన హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, మారాపెల్లి నరసింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మరి రాజకుమార్, గెల్లు కొమురయ్య, మెండే మల్లయ్య, అగ్గు బుమేష్, సామల మధునయ్య, ఆకుల రాము, సామల మహేష్, పిలకని పోచయ్య, గుడికందుల గురువయ్య, పూదరి స్వామి, ఉప్పులేటి వరుణ్, ఉప్పులేటి శేఖర్, మేస్త్రీలు గెల్లు శ్రీనివాస్, సున్నం కనుకయ్య, కారుపాకుల నరేష్, నగేష్, పంబాల రావుల కుమార్, రాజేష్, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర ఆలోచన చేయండి!!

- **ప్రజా సమస్యలు పరిష్కరించండి – గుంతల రోడ్లతో ప్రజలకు నరకయాతన**

**పెద్దపల్లి: నవంబర్ 5 (డీడీ9 వార్త)**

“జర ఆలోచన చేయండి” అంటూ సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌కి సామాజిక కార్యకర్త కటుకు ప్రవీణ్ విజ్ఞప్తి పత్రాన్ని బుధవారం అందజేశారు.

విటల్‌నగర్ పార్క్ ఎదురుగా ఉన్న రహదారి పూర్తిగా గుంతల మయమై ప్రజలకు ప్రమాదకరంగా మారిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోజూ వాహనదారులు కిందపడిపోతూ, కాళ్లు చేతులు విరిగిపోతున్నాయని చెప్పారు. ప్రజా సమస్యలను సీరియస్‌గా తీసుకొని రోడ్ల మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలని ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల రాకపోకలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోకపోతే బాధ్యత అధికారులు వహించాలి అని హెచ్చరించారు.



# మహిళల రక్షణకే షీ టీంలు!



- 1930, 6303923700 నంబర్లు గుర్తుంచుకోండి
- మహిళలు, విద్యార్థులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి,నవంబర్ 05(డీడీ9 వార్త):**

మహిళల, బాలికల రక్షణే షీ టీం ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. బుధవారం సీపీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాల నివారణకు పోలీసు విభాగం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బస్టాండ్‌లు, ప్రధాన చౌరస్తాలు, జన సమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీంలు నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయని చెప్పారు. వేధింపులు, అవాంఛిత ప్రవర్తన, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలకు గురైతే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు బలవుతుంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలికల సమస్యలను సీరియస్‌గా తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. “ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు... రక్షణ కోసం షీ టీంలు ఎప్పుడూ మీ పక్కనే ఉంటాయి” అని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.

# భళా రాజు నాయక్!

- ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆపన్నహస్తం.... సేవకు ప్రతిరూపంగా మాజీ సర్పంచ్

**పెద్దపల్లి,నవంబర్ 05(డీడీ9 వార్త):**

పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్ మానవతా హృదయానికి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా ప్రతి ఆడబిడ్డ పెళ్లికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ ఆయన మానవ సేవలో నిలుస్తున్నారు. ఇప్పటివరకు పదుల సంఖ్యలో వివాహాలకు సాయం చేశారు. తాజాగా బుధవారం బదావత్ అమర్ సింగ్ కుమార్తె లలిత సౌమ్య వివాహానికి 10 వేల రూపాయల సహాయం అందజేశారు. ఈ సందర్భంలో గ్రామస్తులు “భళా రాజు నాయక్! సేవలో నిజమైన బాద్ షా నువ్వే” అంటూ చప్పట్లతో ఘనంగా ప్రశంసించారు.



# బోరింగ్ విప్పారు, ఫిట్టింగ్ మరిచారు!

- 9 నెలలుగా నీరు లేక ఇబ్బందులు
- పట్టించుకోండి మహాప్రభో అంటూ భక్తులు, ప్రజల ఆర్తనాదాలు

**దుమ్ముగూడెం నవంబర్ 5 (డిడి9 వార్త) దుమ్ముగూడెం:**



లక్ష్మీనగరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై ఉన్న చేతిపంపు బోరింగ్ మరమ్మతుల పేరుతో తొలగించి తొమ్మిది నెలలు కావస్తున్నా, ఇంతవరకు తిరిగి బిగించకపోవడంపై స్థానికులు, భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వేసవిలో నీటి ఎద్దడి సమయంలో మరమ్మతులు చేస్తామని అధికారులు ఈ బోరింగ్‌నువి రిపేర్ కోసం తీసుకెళ్లడం జరిగినది. నిజానికి, ఈ చేతిపంపు పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చిపోయే భక్తులకు, అలాగే రహదారికి ఇరువైపులా ఉన్న పలు కుటుంబాలకు తాగునీటి అవసరాల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉండేది. భక్తులు మరియు స్థానిక ప్రజలకు నిరంతరం సేవలందించిన ఈ బోరింగ్ పంపు, సుదీర్ఘకాలంగా నిరుపయోగంగా పడి ఉండటంతో ప్రజల దాహార్తి కి కస్టంగా మారింది. ఈ పంపు నిరుపయోగంగా మారడంతో రోడ్డుపై ప్రయాణించే భక్తులు, నీటి అవసరాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని ప్రజలు , భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇంతకాలం పంపు లేకపోవడం గ్రామపంచాయతీ అధికారులకు కనబడకపోవడం, మరమ్మతులను పూర్తి చేయాలనే ఆలోచన రాకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, తాగునీటి బోరింగ్ పంపును వెంటనే బిగించి, ప్రజల మరియు పర్ణశాల భక్తుల దాహార్తిని తీర్చాలని స్థానికులు, యాత్రికులు కోరుతున్నారు.

# కల్వకుంట్ల కవిత సమక్షంలో భారీ చేరికలు

**నిజామాబాద్ , నవంబర్ 04(డిడి9 వార్త) :**

బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బుధవారం నిజామాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతిలో చేరారు. కవిత వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమకారుడు సూదం రవిచంద్ర, మోపాల్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నరేశ్, ప్రముఖ బీసీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల యాదవ్ తో పాటు బోధన్, రెంజల్ నియోజకవర్గాల నుంచి పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు జాగృతిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతు జాగృతి నాయకులు మంతెన నవీన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆవంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లింబాద్రి నరసింహుడికి కవిత ప్రత్యేక పూజలు

నిజామాబాద్ , నవంబర్ 04(డిడి9 వార్త) : పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బుధవారం బాల్కొండ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, తీర్థాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి దర్శనం అనంతరం స్థానిక మీడియా ప్రతినిధులతో కవిత మాట్లాడుతూ .. స్వామివారు చాలా పవర్‌ఫుల్ దేవుడని కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఆలయం పేరు లింబాద్రి కాదు, నింబాద్రి. ఇది చాలా మహిమ గల దేవుడు" అని ఆమె పేర్కొన్నారు. స్వామి వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

# భద్రాచలం ట్రైబల్ మ్యూజియంకు పెరిగిన సందర్శకుల తాకిడి



- ఐటీడీఏ పీఓ బి. రాహుల్

**భద్రాచలం, నవంబర్ 05 (డిడి9 వార్త):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియంకు సందర్శకుల తాకిడి గణనీయంగా పెరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. దేవస్థానంకు వచ్చే భక్తులు మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వంటకాల రుచిని ఆస్వాదిస్తున్నారని ఆయన అన్నారు. బుధవారం మ్యూజియం నిర్వహకుల ద్వారా సందర్శకుల వివరాలను తెలుసుకున్న పీఓ రాహుల్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్ల సహకారం వలన స్థానిక గ్రామాల ప్రజలే కాక, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కూడా మ్యూజియంను సందర్శిస్తున్నారని తెలిపారు. పాత తరం గిరిజన పెయింటింగ్‌లు, కళాఖండాలను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మ్యూజియంలో పిల్లల కోసం ఆట వస్తువులు, చిట్టి చేతులతో నడిపే నావలు, రిమోట్ కంట్రోల్ వాహనాలు, ఐటీడీఏ చరిత్రకు సంబంధించిన ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. దీని వల్ల లోపలికి వెళ్లే ముందే సందర్శకులకు పూర్తి సమాచారం లభిస్తోందని అన్నారు. మ్యూజియంను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి త్వరలో కళాఖండాలకు సంబంధించిన డిజైన్ పెయింటింగ్‌లతో మ్యాపింగ్ చిత్రాలను పొందుపరచడానికి సన్నాహాలు చేస్తున్నట్లు పీఓ రాహుల్ ప్రకటించారు. అలాగే, వీకెండ్స్‌లో విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు (కల్చరల్ ప్రోగ్రామ్స్) ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నామని, పట్టణంలోని ప్రధాన కూడళ్లలో త్వరలో ప్రచార ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, సిబ్బంది సరోజినీ దేవి, రమేష్, భాస్కర్, సమ్మయ్య, జూమ్ లాల్, బుజ్జి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా రేషన్ దందా

- **పక్క రాష్ట్రాలకు తరలిస్తూ లక్షల్లో అక్రమ ఆర్జన!**
- **అక్రమ రవాణా కు సహకరిస్తున్నది ఎవరు?**
- **ముడుపులు చెల్లిస్తున్న ఆ ముఠా నాయకుడు ఎవరూ?**
- **అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు?**



**ఏటూర్ నాగారం నవంబర్ 05 (డిడి 9 వార్త)**

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లో అక్రమ రేషన్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఆకులవారి ఘనపూర్ లో రేషన్ బియ్యం అక్రమ నిలువలు చేస్తన్నారు. స్తానిక డీలర్ల ప్రమేయం లేకుండా నే ఈ దందా సాగుతుందా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏటూరు నాగారం మండలంలోని, పలు గ్రామాల్లో బియ్యం నిల్వ పెట్టుకొని , రాత్రి కాగానే గుట్టు చప్పుడు కాకుండా వారి వాహనాల్లో నింపి, పక్క రాష్ట్రాలకు తరలిస్తూ వ్యాపారులు లక్షల్లో అక్రమార్జన చేస్తున్నారు. అక్రమ బియ్యం వ్యాపారంపై పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. తొలుత రూ. 2కిలో బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత కరోనా కష్టకాలం నుంచి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అధికారగణం అడ్డుకోలేకపోతున్నది. రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో ఈ పాస్, బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోయింది. దందాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మొక్కుబడి దాడులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఆకులవారి ఘనపూర్ లోని రేషన్ బియ్యం దందాలో లబ్ధిదారుల నుంచే ప్రాథమికంగా తప్పుడు మార్గం ప్రారంభమవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సన్న బియ్యాన్ని ఇతరులకు విక్రయిస్తున్నారు. ప్రతి నెలా రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం ఇవ్వడం ప్రారంభమైనప్పటి నుంచి దందా మొదలవుతున్నది. సంబంధిత అధికారులు బియ్యం దందాపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తూలు కోరుతున్నారు.రేషన్ ప్రజలకు సక్రమంగా లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహా ఆది సేవాసమితి ఆధ్వర్యంలో గ్రూప్ వన్ విజేతకి ఘన సన్మానం

- **అభినందనలు తెలిపిన పలువురు సభ్యులు**




**కల్లూరు,నవంబర్ 5,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన కంచపోగు వంశీ ఇటీవలే విడుదలైన గ్రూప్ వన్ పరీక్షలో అర్హత సాధించి బుధవారం ఆదిలాబాద్ ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మహా ఆది సేవా సమితి ఆధ్వర్యంలో శాలువా, మాస్ మెమెంటో తో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మాస్ సమితి మండల అధ్యక్షులు కొండూరి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గుర్రాల సుధీర్ కుమార్,కార్యదర్శి నల్లగట్ల మధు,సభ్యులు నాగేశ్వరరావు,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జనరల్ సెక్రెటరీగా దామాల పుల్లయ్య ఎన్నిక




**బోనకల్,నవంబర్5,(డిడి9 వార్త):**

ఖమ్మం జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా సమావేశం బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ముందుగా పదోన్నతులు పొందిన ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, అనంతరం ఖాళీగా ఉన్న జిల్లా కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు ఆర్ వీరస్వామి కూసుమంచి ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో,రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా జనరల్ సెక్రటరీగా రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,బోనకల్ మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న దామాల పుల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,జిల్లా ట్రెజరర్ గా వి జ్యోతి కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్నిక అయ్యారు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు, నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వారికీ

# పట్టుబడిన గంజాయితో కారు

- **రెండు కేసుల్లో 51 కేజీల గంజాయి పట్టివేత కేరళకు చెందిన ఇద్దరు వ్యక్తుల ఆరెస్టు, ఒకరు పరారీ**

**భద్రాచలం, నవంబర్ 5 డిడి 9 వార్త**

భద్రాచలంలో ఎక్సైజు ఎన్ఫోర్స్మెంటు అధికారులు రెండు కేసుల్లో 51 కేజీల గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులను ఆరెస్టు చేయగా మరో వ్యక్తి పరారీలో ఉన్నారు. ఒక బైకర్ గంజాయిని వదిలేసి పారిపోయినట్లు ఎక్సైజు అధికారులు తెలిపారు. 4 నుంచి 3 వరకు గంజాయి రవాణా, ఆక్రమ మద్యం, నాన్ డ్యూటీ లిక్కర్ మొదలగు ఆక్రమ రవాణా కదలికలపై నిఘా ఉంచడంలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా భద్రాచలం మీదుగా గంజాయి రవాణా అడ్డుకోవడంలో భాగంగా భద్రాచలంలోని కూనవరం రోడ్డులోని ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీ కె తిరుపతి, ఎస్సై శ్రీహరి రావు మరియు ఇన్ఫోసిమెంట్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం టాటా పంచ్ వాహనంను తనిఖీ చేస్తుండగా అందులో 30.800 కేజీల గంజాయి లభ్యమైంది. దీంతో కారులో ప్రయాణిస్తున్న కేరళకు చెందిన నజీర్ పుతియ వేటిల్, జకారియా పారాయిల్ను ఆదుపులోకి తీసుకొని ఎక్సైజు పోలీసు స్టేషన్కు తరలించారు. కాగా మరో వ్యక్తి కె.రవి పరారీలో ఉన్నారు. అలాగే యమహా ఆర్ఎక్స్ బైక్పై ఓ వ్యక్తి గంజాయి తరలిస్తుండగా అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా బైక్, గంజాయిని వదిలేసి పరారీ అయినట్లు ఎక్సైజు అధికారులు పేర్కొన్నారు. బైక్పై 21.900 కేజీల గంజాయి తరలిస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. బైక్ను స్టేషన్కు తరలించారు. మొత్తం 51.900 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగిందని ఎస్సై శ్రీహరిరావు తెలిపారు. ఈ తనిఖీలలో సిబ్బంది బాలు, సుధీర్, హరీష్, వెంకట్, హనుమంతరావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు. కేసు తదుపరి విచారణను ఎస్ హెచ్ ఓ భద్రాచలం రహిమునిస బేగం చేస్తారని తెలిపారు



## భక్తులతో రద్దీగా ఉన్న భద్రాచలంలోని దేవస్థానం అనుబంధ శివాలయం

- **శివాలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం**
- **భద్రాచలంలోని శివాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న దేవస్థానం ఈవో దంపతులు**
- **భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదిలో స్నానాలు చేస్తున్న భక్తులు**
- **పూజలు నిర్వహిస్తున్న భక్తులు**
- **కార్తీక సోమవారం.... ఆలయాల్లో ఆధ్యాత్మికశోభ**



**భద్రాచలం, నవంబరు 5 డిడి9 వార్త**



కార్తీక సోమవారం సందర్భంగా భద్రాచలం శివనామ స్మరణతో మారుమోగింది. పవిత్ర గోదావరి నదిలో వేకువ జాము నుంచే భక్తులు స్నానాలు చేసి గోదావరి నదిలో దీపాలను వదిలారు. అలాగే పసుపు ముద్దలతో గౌరమ్మలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని శివాలయాలన్ని ఆధ్యాత్మికశోభతో నిండిపోయాయి. తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు తరలిరావడంతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. రామాలయంలో సైతం కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు

# భద్రాద్రిలో భక్తి పారవశ్యం

- భద్రాద్రి రామయ్యకు పోటెత్తిన భక్తజనం.
- నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతాల్లో అధిక సంఖ్యలో భక్తుల భాగస్వామ్యం.
- కార్తీక పౌర్ణమి శోభ
- తెల్లవారుజాము నుంచి స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన క్యూలైన్లు



**భద్రాచలం, నవంబర్ 5 (డిడి9 వార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం బుధవారం నాడు భక్తజన సంద్రమైంది. పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో, క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామున 4 గంటలకు ఆలయం తలుపులు తెరిచినప్పటి నుంచి మధ్యాహ్నం వరకు స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.రామయ్యకు ప్రత్యేక అభిషేకాలు, వైభవంగా నిత్య కల్యాణం కార్తీక పౌర్ణమి సందర్భంగా, బుధవారంను పురస్కరించుకుని ఆలయ అంతరాయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే, నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం కన్నుల పండువగా జరిగింది. అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో తిలకించి పులకించిపోయారు. చిత్రకూట మండపంలో సత్యనారాయణ వ్రతాలు కార్తీక మాస ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా... చిత్రకూట మండపంలో శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ వ్రతాల్లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయంలో సైతం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.





# పెనుగొలు గుట్టలో మలేరియా నియంత్రణ చర్యలు

**వాజేడు, నవంబర్ 5 (డీడీ9 వార్త):**

జిల్లా వైద్యాధికారి మరియు మలేరియా కార్యక్రమ అధికారి ఆదేశాల మేరకు వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెనుగొలు గుట్ట గ్రామంలో మలేరియా నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వాజేడు హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు నవంబర్ 4న సుమారు 16 కిలోమీటర్ల కాలి నడకతో గ్రామానికి చేరుకొని, అక్కడి ప్రజలతో కలిసి ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించారు. నవంబర్ 5న తిరిగి వాజేడు కేంద్రానికి చేరుకున్నారు. గ్రామంలోని 10 ఇళ్లలో దోమల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా ఇంటి లోపల అవశేష మందు పిచికారీ) నిర్వహించారు. మొత్తం జనాభా 35 మంది కాగా, వారిలో 25 మందికి ఆర్డీటీ మలేరియా పరీక్షలు చేయగా, 2 మందిలో పాజిటివ్ కేసులు గుర్తించారు. వారికి అవసరమైన మందులు అందించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రత, తాగునీటి వినియోగం, దోమల నివారణ చర్యలపై సూచనలు అందించారు.



# రాష్ట్రస్థాయి క్రీడల్లో భద్రాచలం విద్యార్థుల ప్రభంజనం!



- జాతీయస్థాయికి ధనుష్, నౌషిక్ ఎంపిక

**దుమ్ముగూడెం, నవంబర్ 5 (డిడి9 వార్త ):**

క్రీడల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. కరుకు డోర్నకల్‌లో ఇటీవల జరిగిన 89వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా పోటీలలో జిల్లాకు చెందిన అథ్లెట్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. దుమ్ముగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల మాజీ విద్యార్థులు అండర్17 బాలుర విభాగంలో పాల్గొని ఏకంగా రెండు బంగారు, ఒక వెండి, ఒక కాంస్య పతకాన్ని సాధించి జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. జాతీయస్థాయికి ఎంపిక

ముఖ్యంగా, ప్రతిభావంతులైన విద్యార్థులు ధనుష్ మరియు బి. నౌషిక్ బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రస్తుతం వీరు లిటిల్ ఫ్లవర్ కాలేజ్, త్రివేణి స్కూల్ (భద్రాచలం)లో విద్యనభ్యసిస్తున్నారు. వీరిద్దరూ త్వరలో అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిథ్యం వహించనున్నారు. వీరితో పాటు, పొడకలపల్లికి చెందిన ఆశ్రిత్ దివాకర్ వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆశ్రిత్ ప్రస్తుతం జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్నాడు. విద్యార్థుల ఈ విజయాలపై మండల విద్యాధికారి (ఎంఈఓ) సున్నం సమ్మయ్య హర్షం వ్యక్తం చేస్తూ, వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఇందిరా మహిళా డైరీ ఎన్నికలు ఏకగ్రీవం

- అధ్యక్షురాలిగా బందెల లలితకుమారి,కార్యదర్శిగా షేక్ చాంద్ బీలు ఎన్నిక.

**మధిర ఆర్సి,నవంబర్ 5,(డిడి9 వార్త):**

మధిర నియోజకవర్గం స్థాయి ఐదు మండలాల ఇందిరా మహిళా డైరీ (ఐఎండి) ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అవదాని శ్రీనివాస్ తెలియజేశారు. ఈ ఎన్నికల పాలకవర్గము బందెల లలితకుమారి (చింతకాని మండలం,లింగం వీరమ్మ, షేక్ చాంద్ బీ (బోనకల్ మండలం),గూడ ఎల్లారేశ్వరి, కంటెపూడి అన్నపూర్ణ, కనపర్తి శారదా, శీలం రేణుక, అంగోత్ వెంకట రమణ, ఎలగలా సీతా మహాలక్ష్మి (09) ని బోర్డు అఫ్ డైరెక్టర్స్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మధిర ఐఎమ్డి ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలిగా బందెల లలిత కుమారిని, కార్యదర్శిగా షేక్ చాంద్ బీని డైరెక్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



అనంతరం అధ్యక్ష,కార్యదర్శిలు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నియోజక వర్గంలోని స్వయం సహాయక సంఘ ఇందిరా మహిళా డైరీ సభ్యుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు పాడి గేదెలను లక్షా ఆరవై వేల రూ ల సబ్సిడీతో, బ్యాంకు లోన్ ద్వారా నలభై వేల రూపాయల లోన్ తో నాణ్యమైన పాడిగేదెలను కొనుగోలు చేపించి అందరి కుటుంబాలలో జీవనోపాధులు పెంచి మహిళల్ని లక్షాది కారుల్ని చేయాలనే డిప్యూటీ సి ఎమ్ భట్టి విక్రమార్క కలల ప్రాజెక్ట్ని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఓ అధికారుల సహకారంతో ముందుకు తీసుకెళతామని, ఐ కే పి & పశు సంవర్ధక శాఖ వారందరిని సమన్వయంతో కలుపుకొని పారదర్శకంగా పనులు చేస్తామని, పాల శీతలీకరణ కేంద్రాలలో (బీ ఎమ్ సి యు), పౌడర్ ప్లాంట్స్ ల ద్వారా స్థానిక యువతకు ఉపాధివకాశాలు లభించేలా కృషి చేస్తామని తెలియజేసారు. ఈ

కార్యక్రమంలో ఐ ఎమ్ డి పర్షన్ ఇంచార్జి బీ కొండల్ రావు, ఐకేపీ ఐఎమ్డి,ఏపిఎమ్ జె లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక దృఢత్వం, భవిష్యత్తు నిర్దేశం:



- **ఏసీపీ శ్రీనివాస్**
- **యువతకు క్రికెట్ పోటీలు ప్రారంభం**

**నిజామాబాద్ జిల్లా బోధన్, నవంబర్ 04(డిడి9 వార్త) :**

యువత బాల్యం నుండే క్రీడల పై ఆసక్తిని పెంచుకోవడం ద్వారా మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని బోధన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) శ్రీ నివాస్ సూచించారు. బుధవారం బోధన్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని జానకంపేట పోలీసు శిక్షణ కేంద్రంలో యువకులకు నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన అధికారికంగా ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రస్తుత విద్యా రంగంలో వచ్చిన మార్పులు, పెరిగిన తీవ్రమైన పోటీ తత్వం కారణంగా విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని తెలిపారు. యువకులు తమకు నచ్చిన క్రీడల్లో బాల్యం నుండే నిబద్ధతతో రాణించడం ద్వారా, అందులోనే భవిష్యత్తును నిర్దేశించుకునే గొప్ప అవకాశాలు నేడు ఉన్నాయని ఆయన సూచించారు. చిన్న చిన్న గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు సైతం జాతీయ (పంచ స్థాయి) క్రీడల్లో రాణిస్తున్నారని, నిజామాబాద్ జిల్లా యువత కూడా ఆ స్థాయి ప్రతిభ కనబరచగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను కూడా పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ విజయబాబు, ఎస్సై ముత్యాల రామా, బోధన్ రూరల్ ఎస్సైమచ్చేందర్ రెడ్డి పలు గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తాగిన మైకంలో ఉరి వేసుకొని.. వ్యక్తి ఆత్మహత్య.

**నవంబర్ 05. డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

తాగిన మైకంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెంకటాపురం మండలం రామచంద్రపురం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మృతుడైన పర్షిక రాజు వయసు ( 38).S/o ముత్తయ్య (లేటు) అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిసై ఏ పని చేయకుండా నిత్యం మద్యం సేవిస్తూ తన భార్యను మద్యం తాగడానికి డబ్బులు కావాలని ఇబ్బంది పెడుతుండేవాడని, ఈ క్రమంలో నిన్న అనగా 4.11.2025 నాడు మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యను మరలమద్యం తాగడానికి డబ్బులు కావాలని అడగగా.. మద్యం తాగవద్దని నా వద్ద డబ్బులు లేవని డబ్బులు ఇవ్వకపోవడంతో.. అతను తాగిన మైకంలో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పు రేకులకు ఉన్న ఇనప గొట్టానికి చున్నీతో ఉరివేసుకొని మృతి చెందాడని తెలుస్తుంది. దీంతో మృతిని భార్య పర్షిక వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు పేర్కొనడం జరిగింది.

# పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయంలో ఘనంగా కార్తిక పౌర్ణమి మహోత్సవాలు

- **• తండోపతండాలుగా కదిలి వచ్చిన భక్తజనం**
- **• పులకించిన వీర కాశీపట్నం శివాలయం**

**తిరుమలాయపాలెం నవంబర్ 5 ( డి డి 9 వార్త )**



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో వీర కాశీపట్నం లో వెలచి ఉన్న అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం తెల్లవారుజామున మూడున్నర గంటల నుండి విశేష అభిషేకాలు రుద్రహోమం రుద్రాభిషేకం వంటి పలు కార్యక్రమాలను కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించడం జరిగింది తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది మడికంటి వీరభద్రం స్వామి వారి పర్యవేక్షణలో ఉదయం 3 గంటలకు స్వామి వారి ప్రత్యేక పూజలు మూడున్నర గంటలకు రుద్రహోమం నాలుగు గంటలకు రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తుల దర్శనార్థమై గుడిని శోభాయమానంగా స్వామివారి దర్శించుకొని భక్తులు స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా భక్తులు దేవాలయ దర్శనం చేసుకొని దేవాలయంలో కార్తీక దీపాలు వెలిగించి కార్తీకమాసంలో మహిళలు ప్రత్యేకంగా నిర్వహించే దీపారాధన మహోత్సవ కార్యక్రమాన్ని తెల్లవారుజామునే నిర్వహించడం జరిగింది కథ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రతిరోజు విశేషమైన పూజలతో భక్తులకు ఎంతో నమ్మకమైన బసవేశ్వర స్వామిగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ బసవేశ్వర స్వామి వారి దేవాలయంగా తిరుమలాయపాలెం మండలంలో ప్రత్యేకతలు ఏర్పరచుకున్న ఈ దేవాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయం ధర్మకర్తలు చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత దంపతులు వీరి కుమారుడు మడికంటి శంకర్ స్వామి నాగమణి ధర్మపత్ని తో ప్రతిష్టాత్మకంగా గుడిని వారే స్వయంగా నిర్మించి వారే ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గుడిని దినదిన అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ పండుగ పర్వదినాలలో ఎన్నో విశేషమైన పూజలు మాస పూజలు ఏకాదశి పూజలు రుద్ర హోమాలు ప్రతిరోజూ అభిషేకాలు కార్తీకమాసంలో ఇంకో ప్రత్యేక అభిషేకాలు రుద్రహోమాలు లాంటివి చేయడం జరుగుతుంది. ఈరోజు ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి వారిని దర్శించుకునేటందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారు

ఈ కార్యక్రమంలో వీర కాశీపట్నం శివాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ మడి కంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత మడికంటి శంకర్ గురుస్వామి నాగమణి ధర్మపత్ని మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి భవాని, దంపతులు కుమార్తె బవీన రామనబోయిన రవి చామకూరి వీరభద్రం దొండేటి నిర్మల్ రావు పిట్టల పాపారావు పప్పుల ప్రసాద్ అజ్మీర జగదీష్ బోడ రవి గంగుల లింగయ్య చందావత్ భాస్కర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు

- **వేడుకల్లో పాల్గొన్న పొదెం వీరయ్య దంపతులు**

**భద్రాచలం, నవంబర్ 05 డిడి9 వార్త**

భద్రాచలం సాయి బాబా ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఈరోజు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తమ సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం ఆయనకు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పొదెం వీరయ్య మహా శివుడికి పాలాభిషేకం చేసి, మహాజ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు కార్తీక దీపాలను వెలిగిస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. ఆలయ పరిసరాలు భజనలు, సాయిబాబా స్తోత్రాలతో మార్మోగాయి. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు ముఖ్య అతిథికి కృతజ్ఞతలు తెలిపారు. సాయిబాబా ఆలయ చైర్మన్ శ్రీ కొమనపల్లి ఆదినారాయణ గారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యవర్గ సభ్యులు తమ్మళ్ల వెంకటేశ్వర్లు, హస్మతుల్లా, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లపూడి వరుణ్, బసవరాజు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



## కార్తీక పౌర్ణమి వేడుకలు

**చర్ల, నవంబర్ 5 (డిడి 9 వార్త )**

చర్ల లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం( శివాలయం)లో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసాన్ని హిందూ సాంప్రదాయంలో అత్యంత విశిష్టంగా భావిస్తారు. కార్తీక మాసం శివునికి, విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసంగా పురాణాలు చెబుతున్నాయి. కావున ఈ మాసంలో భక్తులందరూ పవిత్ర నదులలో స్నానాలు ఆచరించి 365 ఒత్తులతో దీపాలు వెలిగిస్తారు. ఈ పవిత్ర మాసంలో 365 ఒత్తులతో దీపాలు వెలిగించిన ప్రతిరోజు దీపాలు వెలిగించినట్లే అని భక్తుల విశ్వాసం. అందువల్లనే ఈ ప్రత్యేక పర్వదినాన భక్తులు తెల్లవారుజామునే నిద్రలేచి పుణ్య నది స్నానాలు, దానాలు, జపాలు, ఉపవాసాలు, దీపారాధనలు చేస్తే ఎంతో మంచిదని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, విశేషమైన అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రాంగణం దీప కాంతులతో కన్నుల పండువగా కనిపించింది.



## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**నవంబర్ 5 డిడి 9 వార్త వెంకటాపురం ( నూగురు).**

వెంకటాపురం మండలంలో పామాయిల్ సాగు చేయాలనుకుంటున్న రైతులకు అవగాహన కార్యక్రమాన్ని 6.11.25 నాడు ఉదయం 9 గంటలకు పాత్రాపురం, ఆలు బాక, మరి కాల రైతు వేదికలో నిర్వహిస్తున్నామని స్థానిక A.E.O తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని పంటకు లభించు సబ్సిడీలు, సాగు, దిగుబడి, ఆదాయాల వంటి వివరాలు తెలుసుకోగలరని తెలియజేయడం జరిగింది.

## పీకే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బాధితులు చేపట్టిన మిక్కినేని శ్రీ రమేష్

- పీకే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా మిక్కినేని శ్రీ రమేష్..

**మణుగూరు / నవంబర్ 5 డి డి 9 వార్త**



మణుగూరు ఏరియా పీకే ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా మిక్కినేని శ్రీ రమేష్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన వీరభద్ర రావు బదిలీ కాగా, ఆయన స్థానంలో నూతనంగా ఓసి టు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా మిక్కినేని శ్రీ రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించినన్నారు. ఏరియా అధికారులు, ఉద్యోగులు ఆయనకు ఫోన్ లో శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తులు కొంగు బంగారం జల్లేపల్లి స్వయంభు వెంకటేశ్వర స్వామి

- పకృతి సోయగల మధ్య ఎత్తయిన గూని గుట్టలో వెలసిన స్వయంభు వెంకటేశ్వర స్వామి
- అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఐ కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం,నవంబర్ 5,(డిడి9 వార్త ):**



తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి గ్రామానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది,జల్లేపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎత్తైన గూనిగుట్టలో స్వయంభు వెంకటేశ్వర స్వామి వెలిచారని గత 70 సంవత్సరాల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అక్కడ భక్తులు, స్థానికులు అంటున్నారు,కొంత కాలం క్రిందట పురుషోత్తయిగూడెం గ్రామానికి చెందిన రామలింగయ్యకు కలలో కనిపించి గునీ గుట్టలో నేను స్వయంభు వెల్చానని కనిపించడంతో తెల్లారి మరసటి రోజు ఆ గుట్ట పైకి కొందరు గ్రామస్తుల సహాయంతో పైకి వెళ్లి చూడగా అక్కడ వెంకటేశ్వర స్వామి సొరంగంలో విశాలంగా వెలిసి ఉన్నాడు,అప్పటి నుండి ఆయన వృద్ధాప్యం వరకు ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు,అనంతరం తన కుమారుడు నిర్వహించగా ఇరువురు వృద్ధాప్యం చెందడంతో జల్లేపల్లి గ్రామానికి చెందిన పోట్ల రామకృష్ణయ్య కొన్ని సంవత్సరాలు పాటు ఉత్సవాలను నిర్వహించారు. అంతకుముందు గుట్ట పైకి వెళ్ళేందుకు సరైన రవాణా సౌకర్యల లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో భక్తులు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భక్తులు గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి ని ప్రాధేయపడగ సుమారు నాలుగు కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి శంకుస్థాపన చేసినట్లు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు శ్రీవెంకటేశ్వర స్వామికి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తామని ఈ వేడుకల్లో చుట్టుపక్కల పురుషోత్తయిగూడెం జోగులపాడు పాతర్లపాడు గోల్ తండా పాతర్లపాడు తిప్పారెడ్డిగూడెం హైదర్ సాయి పేట పడమటి తండా గిరిజన తండాల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని పూజిస్తూ తమ కోరికలను కోరుకుంటారని ఎంతో మహిమగల వెంకటేశ్వర స్వామిని ఆయనను భక్తితో పూజిస్తే వరాలు ఇస్తాడని ఆయన తెలిపారు,రోడ్డు నిర్మాణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పనులు నడుస్తున్నాయని అతి త్వరలో బీటీ నిర్మాణం అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డితో వచ్చే కార్తీక పౌర్ణమి కల్లా ఉత్సవాల నిర్వహిస్తామని ఆయన తెలిపారు, అనంతరం అన్నదానాన్ని అన్నదాన కార్యక్రమాన్ని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భక్తులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోట్ల కిరణ్, మేకల సైదులు,చిప్పరపల్లి రమేష్ పోట్ల నరేష్, దడిదల యుగంధర్,దడిదల రవి,దడిదల అశోక్, తురక వెంకన్న, దడిదల వెంకన్న,గుర్రాల రాములు, హెడ్ కానిస్టేబుల్ హరీష్ కోట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు అడవుల్లో సుడిగాలుల బీభత్సం

- -నేలకొరిగిన చెట్లు, పంట చేలు
- -తృటిలో తప్పిన ప్రాణాపాయం
- -ఆందోళనలో అటవీ గ్రామాల ప్రజలు

**కాటారం నవంబర్ 5 (డి డి 9 వార్త )**




మ్మడి కరీంనగర్ జిల్లాలో తూరుపు అడవులుగా ప్రసిద్ధిగాంచిన ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం పాత తాలూకా పరిధిలోని పలిమెల మండలం లెం కల గడ్డ, పంకెన గ్రామాల నడుమ అడవి ప్రాంతంలో మంగళవారం సాయంత్రం ఏర్పడ్డ సుడిగాలులు బీభత్సాన్ని సృష్టించాయి. లెంకలగడ్డ గ్రామానికి సమీపంలోని గోదావరి తీరంలో ఏర్పడ్డ సుడిగాలులు ఉత్తరం నుండి దక్షిణం వైపుగా పంట చేయుల మీదుగా నుండి అటవీ ప్రాంతంలోకి చేరి పంటలను ఇటు అడవిలోని వృక్షాలను వేర్లతో పెకిలించి వేశాయి. సుమారుగా 10 నుండి 15 మీటర్ల వెడల్పుతో ఏర్పడ్డ ఈ సుడిగాలుల ప్రభావానికి కొన్ని వృక్షాలు వేర్లతో సహా కూలిపోగా, మరికొన్ని వృక్షాల కొమ్మలు విరిగిపడి అటవీ ప్రాంతమంతా అల్లకల్లోలంగా మారింది. ఈ సుడిగా లులు సాయంత్రం సమయాన రావడం ఆ సమయానికి పంట చేల తో పాటు అటవీ ప్రాంతంలో జనసంచారం లేని కారణంగా పెను ప్రమాదం తప్పిందని చెప్పక తప్పదు. అడవి గ్రామాల ప్రజల్లో ఆందోళన మంగళవారం సాయంత్రం ఏర్పడ్డ సుడిగాలుల ప్రభావంతో ప్రాణ నష్టం జరగ నప్పటికీ, మళ్లీ ఇలాంటి సుడిగా లులు ఏర్పడితే ఏం జరుగుతుందో అని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతమంతా పూర్తిగా వ్యవసాయ ఆధారిత మైనది కాగా ప్రజలు నిత్యం అటవీ ప్రాంతానికి సమీపంలోని వంటచేలాల్లో పనులకు వెళ్తుంటారు ఆ సమయాల్లో సుడిగాలులు ఏర్పడితే ప్రాణం నష్టం తప్పదని, కానీ పనులు చేసుకోక తప్పని పరిస్థితులు నెలకొని ఉండడంతో ఏ క్షణం ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటున్నారు. గత సంవత్సరం సరిగ్గా ఇదే సమయంలో జిల్లాకు పొరుగున ఉన్న ములుగు జిల్లా మేడారం అడవుల్లో ఈ విధమైన సుడిగాలుల బీభత్సానికి అటవీ ప్రాంతం లో భారీగా వృక్షాలు కూకటి వేర్ల తో సహా నేల కొరిగిన సంఘటన ఉండగా, లెంకలగడ్డకు సమీపంలోని మేడిగడ్డ వద్ద ఏర్పాటుచేసిన బ్యారేజ్ పిల్లర్లు కుంగిన సంఘటన ను ప్రజలు గుర్తు చేసుకుంటూ భయాందోళన చెందుతున్నారు. ఈ సంఘటనలను గుర్తుకు చేసుకుంటున్న ప్రజలు భవిష్యత్తులో కూడా గోదావరి పరివాహక ప్రాంతంలో భూకంపంతో పాటు, సుడిగాలులు ఉండవచ్చని ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ సుడిగాలును కేవలం వాతావరణం లో ఏర్పడ్డ మార్పుల తో పాటు అధిక వర్ష పాతం తో ఏర్పడే సాధారణ మైనవే నని, ఈ గాలులు అడవిలోకి ప్రవేశించడం వల్ల తేలికపాటి నెలలో ఉన్న కొన్ని వృక్షాలు పడడం, గుబురుగా పెరిగిన భారీ వృక్షాలు కొమ్మలు విరిగిపడ్డట్టు వాతావరణ నిపుణులు చెబుతున్నారు.



# ట్రాఫిక్ నియమాలు పాటించండి, జీవితం కాపాడండి

- ఆర్.ఎం. సూచన

**నిజామాబాడ్, నవంబర్ 04(డిడి9 వార్త) :**

డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదు... అది ఒక గొప్ప బాధ్యతని ఆర్టీసీ నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఎం కార్యాలయంలో బుధవారం డ్రైవర్లకు, కండక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ప్రయాణికుల సురక్షిత ప్రయాణం వంటి అంశాలపై అధికారులు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రాణం అమూల్యమని, ఒక్క క్షణం నిర్లక్ష్యం ఎన్నో ప్రాణ నష్టాలకు దారి తీస్తుందన్నారు. ప్రతి డ్రైవర్ బయలు దేరే ముందు వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలని, వేగ పరిమితిని కచ్చితంగా పాటించాలని సూచించారు. రాత్రి ప్రయాణాలకు ముందు తగిన విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం అని ఆమె హితవు పలికారు. డ్రైవింగ్‌లో క్రమశిక్షణ, ఓర్పు, జాగ్రత్త అనేవి ప్రతి డ్రైవర్ లక్షణాలుగా ఉండాలన్నారు. డిప్యూటీ ఆర్ఎం మధుసూదన్ మాట్లాడుతూ .. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వాహనాలు సరిగా తనిఖీ చేయకపోవడం ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ప్రతీ షిఫ్ట్‌కి ముందు టెక్నికల్ చెకింగ్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్-2 డిపో మేనేజర్ సాయన్న, జేబీఎస్ డీఎం రవితేజ, సూపరింటెండెంట్ తదితర అధికారులు పాల్గొన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు ఆసక్తిగా సదస్సులో పాల్గొని భద్రతా నియమాలపై అవగాహన పొందారు.

